# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



బుధవారం 25 జూన్ 2025


29న రాజంపేటలో

## క్లాసికల్ మ్యూజిక్ పోటీలు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

29 వ తేదీ ఆదివారం రాష్ట్ర స్థాయి క్లాసికల్ మ్యూజిక్ లలిత సంగీత, తెలుగు సినిమా పాటల పోటీలను కళాంజలి సంస్కృతిక సంస్థ నిర్వహించనున్నట్లు ఎస్ కళాంజలి, కార్యదర్శి విజయ కళ్యాణ్ తెలిపారు. నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతిని పురస్కరించుకొని శాస్త్రీయ లలిత భక్తి పాటలు, సినిమా పాటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అమరగాయకులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఇతర సినీగాయకులు గానంచేసిన పాటలు పాడవచ్చునని మహిళలు, సినీ గాయని మణులు పాటలు పాడవచ్చునని తెలిపారు. కనీసం 25మంది పైగా పాల్గొనే సినిమా పాటల పోటీల అంశంలో నగదు బహుమతులను విజేతలకు పంపిణి చేస్తామన్నారు. ప్రతి అంశంలో 5 స్థానాల్లో విడివిడిగా పర్మినెంట్ షీల్డ్ తోపాటు విన్నర్ సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. నగదు బహుమతులుగా ప్రధమ విజేతకు రు 3.000, ద్వితీయ విజేతకు రు 2.000, తృతీయ విజేతకు రు 1.000, రెండు కన్సోలేషన్ విజేతలకు రు.500 వంతున నగదు అందజేస్తారు.

## నేడు మంత్రి మండిపల్లి జిల్లాకు రాక

రాయచోటి, జూన్ 24 ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈనెల 24వ తేదీ మంగళవారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసానికి చేరుకుంటారని మంత్రివర్యుల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది మంత్రివర్యులు 25, 26వ తేదీలలో రెండు రోజులు రాయచోటి నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారు కావున నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అంశాన్ని గుర్తించవలసిందిగా మనవి.

ఇరిగేషన్ అధికారులు.. మీ

# ఆచూకి ఎక్కడ ?

ధృతరాష్ట్రుని పాలనలో ఇరిగేషన్ అధికారులు...

మాకు సంబంధం లేదంటున్న రెవెన్యూ అధికారులు...

ఎవరికి వారే.. యమునా తీరే...

యదేచిగా చెరువులు కుంటలు ఆక్రమణ...

చెరువు తట్టు భూములు చిరు వ్యాపారులు పేరుతో శాశ్వత కట్టడాలు...

ప్రేక్షక పాత్రలో.. ఇటు ఇరిగేషన్.. అటు రెవెన్యూ అధికారులు..

సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్న వైనం...



ఓబులవారిపల్లి జూన్ 24 ప్రభాతవార్త

రోజురోజుకు ఓబులవారిపల్లి మండలంలో చెరువులు కుంటలు ఆక్రమణ గురవుతూనే ఉన్నాయి చెరువులలో కుంటలలో పంటలు పండించుకుంటూ అరటి బొప్పాయి ఆరుతడి పంటలు ఉద్యాన పంటలు పండించుకుని నీటి దారులకు కాలువలకు అడ్డుకట్ట వేసి యంత్రాలతో వర్షపు నీరు చెరువులేక వచ్చే ప్రధాన కాలువలను పూడ్చివేసి ఆపై అలుగులు కట్టలు తెంపి ఎత్తైన కట్నం తక్కువగా నిర్మించి వర్షపు నీరు చెరువుల్లో గుంటలో నిలవకుండా ఉండేందుకు సర్వ ప్రయత్నాలు కొంతమంది స్వార్థపరులు చెరువు తట్టు భూములను చెరువులను ఆక్రమించి పంటలు పండించుకుంటున్నారు ఇదే పంతాలు జరిగితే రాబోవు కాలాలలో భూగర్భ జలాలు అడుగంటి నీరు లేక రైతులు చివరి ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని పలువురు రైతులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు కొర్లకుంట సంజీవపురం భీమవరం బోటు మీద పల్లి గాజుల కొమ్మూరు కుంట ఎర్ర చెరువు జిల్లేడు మడక పెద్దవరంపాడు రెడ్డిపల్లి చెరువు పుల్లంపేట చెరువు రైల్వే కోడూరు ప్రాంతాలలో దాదాపు 100 చెరువులు పైనే ఉన్నప్పటికీ దాదాపుగా 90 చెరువులలో భూముల ఆక్రమించి పంటలు సాగిస్తున్నారని విమర్శలు గుర్తిస్తున్నాయి వద్ద ఉన్న చెరువుటట్టు భూములలో చిరు వ్యాపారుల పేరుతో శాశ్వత కట్టడాలు కట్టించి భూముల ఆక్రమిస్తున్న పట్టీ పట్టనట్లు అటు ఇరిగేషన్ అధికారులు అత్తా లేకుండా పోతున్నారని విమర్శలున్నాయి మరొక ప్రక్కన ఇరిగేషన్ల అధికారులు మీ ఆశీర్కి ఎక్కడ అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు వాళ్ళు మార్లు పత్రికలలో వార్తలు ప్రచురించినప్పటికీ ధృతరాష్ట్రులను పాలన సాగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వ ఆస్తులను భూములు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు చెరువులు కుంటలు ఆక్రమణలపై ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ ఎవరైనా పోరగా మా దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని పరిశీలిస్తూ చర్యలు తీసుకుంటున్నామని చెరువులు కుంటలు ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారులు తప్పకుండా నోటీసులు జారీ చేయాలని వారికి సర్వహక్కులు ఉన్నాయని కానీ మేము కూడా ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి చెరువుల ఆక్రమిస్తున్న వారి కి నోటీసులు పంపించి చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ఇరిగేషన్ అధికారి డి ఎ టి ఫోన్ ద్వారా సమాచారం అడగా లని ఫోన్ చేయగా ఆయన అందుబాటులో లేరు

జూలై 5 నుంచి

## సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

11 న కళ్యాణ మహోత్సవం

రాజంపేట జూన్24 ప్రభాతవార్త



జిల్లావని ప్రసిద్ధి చెందిన నందలూరు శ్రీ సౌమ్య స్వామి బ్రహ్మోత్సవాలు జులై ఐదు నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బ్రహ్మోత్సవాల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం ప్రకటించింది. బ్రహ్మోత్సవాలకు జూలై 4వ తేదీ అంకురార్పణ చేస్తారు. జూలై 5న ఉదయం 10.30 నుండి 11.00 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలు జరుగుతాయి. జూలై 11వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే కల్యాణోత్సవంలో గృహస్తులు(ఇద్దరు) 500 రూపాయలు చెల్లించి ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. జూలై 14న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో వాహన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. 5 ఉదయం – ధ్వజారోహణం రాత్రి – యాలి వాహనం 6 ఉదయం – పల్లకీ సే వరాత్రి – హంస వాహనం 7 ఉదయం – పల్లకీ సే వరాత్రి – సింహ వాహనం 8 ఉదయం – పల్లకీ సే వరాత్రి – హనుమంత వాహనం 9 ఉదయం – శేష వాహనం రాత్రి – గరుడ వాహనం 10 ఉదయం – సూర్యప్రభ వాహనం రాత్రి – చంద్రప్రభ వాహనం 11 ఉదయం. 10 గంటలకు సౌమ్యనాథ స్వామి కల్యాణోత్సవం ( రాత్రి – గజ వాహనం 12 ఉదయం – రథోత్సవం రాత్రి – అశ్వవాహనం 13 ఉదయం – చక్రస్నానం రాత్రి – ధ్వజావరోహణం.



## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం



పులివెందుల,జూన్24, ప్రభాత వార్త:

అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం అని జేడిఏ చంద్రా నాయక్ అన్నారు. మంగళవారం పులివెందుల మండలం పరిధిలోని అచ్చవెల్లి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జె డి ఏ చంద్రా నాయక్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చి రైతులను తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం అని ఇందులో భాగంగానే వారంలో రెండు రోజులు చొప్పున ప్రతి మంగళవారం మరియు బుధవారం ఉదయం ఒక గ్రామంలో సాయంత్రం ఒక గ్రామం చొప్పున సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి,ప్రతి రైతుకు ప్రతి పథకం ద్వారా లబ్ధి పొందేలా అవగాహన కల్పించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు. అలాగే ప్రతి రైతు పురుగు మందులు,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెళకువలు రైతులకు వివరించారు.వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ అనుమతి పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాలి అన్నారు.గ్రామాల్లోకి అనామక వ్యక్తులు వచ్చి ఏవైనా అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించి వాడే విధానం లో మెళకువలు తెలిపారు. అనంతరం వేరుశనగ కు ప్రత్యామ్నాయగా కంది పంట సాగు చేయాలనీ తెలిపారు. కంది పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఉచితంగా కందుల మిని కిట్స్ అందిచనున్నట్లు తెలిపారు. గ్రామంలో కంది పంట సాగు చేసే రైతులకు కందుల మిని కిట్స్ పంపిణి చేశారు. ఏ డి ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మిని కిట్స్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేయాలి అని తెలిపారు. వ్యవసాయ అధికారి చెన్నా రెడ్డి పత్తి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం లో రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరి పాలన తొలి అడుగు లో పాల్గొన్న కె కె చౌదరి.

చిట్వేలి, జూన్ 24, ప్రభాతవార్త:

కూటిమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, పార్లమెంటు సభ్యులు పురందేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు అరవ శ్రీధర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తో కలిసి ఖాదీ బోర్డు చైర్మన్ కె కె చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె చౌదరి మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో పారదర్శక పాలనలో సాధించిన ప్రగతి, అందించిన సంక్షేమంతో పాటు రాబోయే నాలుగేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేయాల్సిన ప్రణాళికలు, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యాలపై చర్చించడం జరిగిందన్నారు.ఆర్థిక పరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతూ ఉందన్నారు.. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో భద్రత, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అమరావతి పోలవరం, అభివృద్ధి కార్యక్రమాలు, ఇవన్నీ కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనమని కెకె చౌదరి తెలిపారు.



పాల్గొన్న ఎమ్మెల్యే, పంతగాని, కె కె చౌదరి.

## సమస్యల పరిష్కరం కోరుతూ డిపిఓకు వినతి



పీలేరులో డిపిఓకు సమస్యలు చెప్పుకుంటున్న పంచాయతీ కార్మికులు

పీలేరు జూన్ 24 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మిక నాయకులు డిపిఓ ఏ. రాధమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకటరామయ్య ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అన్నమయ్య జిల్లా డిపిఓను కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, ఓబులయ్య కలిసి వారి ఆవేదనను వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు అనుకూలంగా 2023 జూన్ 27న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రపోజల్ పద్ధతిని అమలు చేయాలని హైకోర్టు ఇచ్చి తీర్పులో మస్టర్రోల్ అమలు చేయాలని, కార్మికులందరి పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్, కార్యాలయ సిబ్బంది, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య, పీలేరు యూనియన్ అధ్యక్ష బివి రమణ, ప్రధాన కార్యదర్శి ఓబులయ్య, యూనియన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జులై 5న మెగా పేరెంట్స్‌డే విజయవంతానికి

# ఏర్పాట్లు వేగవంతం

- డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి కలికిరి జడ్పీ బాలికోన్నతపాఠశాల తనిఖీ

కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా మదనపల్లికి డివిజనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డీవైఈవో) వై.లోకేశ్వర్‌రెడ్డి మంగళవారం ఉదయం కలికిరి పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి చర్చ జరిపి వారి విద్యాప్రగతిని, శైక్షణిక ప్రమాణాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలపై అవగాహన పొందారు. పాఠశాలలో జులై 5న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం ప్రత్యేక ఆకర్షణగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో డీవైఈవో పాఠశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు డీవైఈవో తెలిపారు. తల్లికి వందనం అనే నేపథ్యంలో విద్యార్థుల కోసం వ్యాసరచన, వకృత్వ, క్విజ్, డ్రాయింగ్/పెయింటింగ్ తదితర పోటీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా 9 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తరువాత నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషనర్ విజయరామారావు ఆదేశాల మేరకు ప్రతి రోజు అటెండెన్స్ స్వయంగా కమిషనరే సమీక్ష జరుగుతుందని డీవైఈవో పేర్కొన్నారు. ఈ తనిఖీలో మండల విద్యాశాఖాధికారి కరీముల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యుదయానికి తోడ్పడేలా, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో అధికారులు కృషి చేస్తున్నారు.



## ఏడుగురు ఎర్రచందనం ముద్దాయిలు అరెస్ట్

ఓబులవారిపల్లి జూన్ 24 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం వైకోట అలుగు వద్ద ఏడుగురు ఎర్రచందనం ముద్దాయిలు తిరుపతి కి చెందిన కారు డ్రైవర్ ముత్యాల వెంకటేష్ మరో తమిళనాడుకి చెందినవారు ఎర్రచందనం దొంగలను సోమవారం కార్లు లోడ్ చేస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోక పోలీసులు పైకి ఎర్రచందనం దొంగలు రూటు దాడికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు పోలీసులు చాకచక్యంగా తప్పించుకుని వారి వద్ద ఉన్న ఏడుకొండలు ఏడు మందిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి వారి వద్దనున్న ఎర్రచందనం దొంగలు కారును స్వాధీనం చేసుకుని విచారిస్తున్నామన్నారు రాజంపేట ఏ ఎస్ పి రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు సమాచారం మేరకు ఎర్రచందనం దొంగలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు

అక్రమంగా ముగ్గురాయి తరలిస్తున్న వారిపై

## మైనింగ్ అధికారులు దాడులు

పెండ్లిమర్రి, జూన్ 24, ప్రభాతవార్త:





పెండ్లిమర్రి మండలం నాగాయపల్లె గ్రామ సమీపంలో అక్రమంగా ముగ్గురాయి తవ్వుతున్నారన్న సమాచారం రావడంతో మైనింగ్ ఏడీ బాలసుబ్రమణ్యం, కృష్ణమూర్తి, వీఆర్వో నాగేంద్రలు వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 874 సర్వే నెంబరు ఫారెస్ట్ స్థలమని కడప డీఎఫ్‌వో సూచనల మేరకు ఎవరైనా అక్రమంగా ఇక్కడ ముగ్గురాయి తరలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.



యోగా కార్యక్రమం నిర్వహణకు గాను నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్‌తో కలిసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సాధించారు.

# తంబళ్లపల్లె ఎంపీడీవో బదిలీ



తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె ఎంపీడీవోగా పనిచేస్తున్న ఉపేందర్ రెడ్డి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలానికి బదిలీ అయ్యారు. ఈ విషయమై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనకు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ ఆధ్వర్యంలో పూలమాలలు, దుశ్శాలువులతో ఘనంగా సన్మానించి కేవలం ఎనిమిది మాసాలలో మండల అభివృద్ధిలో ఉపేందర్ రెడ్డి చేసిన సేవలు మరువరానివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, బిసి నాయకుడు కన్నెమడుగు బాబు, ఎర్రసానిపల్లి రామచంద్రారెడ్డి, సుధాకర్, బాల రాజు, జనసేన నరసింహులు, తాతి రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర, రామకృష్ణ, రాము, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలు పరిష్కరించండి



లక్కిరెడ్డిపల్లి; జూన్ 24, ప్రభాతవార్త
దళితులకు ఇల్లు పట్టాలు భూ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు లక్కిరెడ్డిపల్లి కు బదిలీపై వచ్చిన తాసిల్దార్ క్రాంతి కుమార్ ను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసైన్మెంట్లో దళితులకు రెండు ఎకరాల భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దళిత వేదిక మండల అధ్యక్షులు ఈటల వెంకటరమణ మండల కన్వీనర్ దిన్నెపాడు ఓబులేసు మండల గౌరవ సలహాదారులు చౌటుపల్లి శ్రీనివాసులు చక్రాయపేట మండల కన్వీనర్ పి ఆంజనేయులు ముత్తయ్య బాబు నాగరాజు రవి తదితరులు పాల్గొన్నారు

# అంగళ్ళు గ్రామకమిటి అధ్యక్షునిగా రామక్రిష్ణ



కురబలకోట, జూన్ 24 ప్రభాతవార్త :
కురబలకోట మండలం అంగళ్ళు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా రామక్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం అంగళ్ళులో మండల పార్టీ పరిశీలకులు ప్రశాంత్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా పి. రెడ్డిశేఖర్‌రెడ్డి, కిరణ్‌లను ఎన్నుకొన్నారు. తెట్టు గ్రామకమిటీ అధ్యక్షునిగా సురేంద్రనాయుడు, ఎర్రబల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా బాలాజీలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. దాదంవారిపల్లె గ్రామకమిటీ అధ్యక్షునిగా భద్రయ్యను, కడపక్రాస్ గ్రామకమిటీ అధ్యక్షునిగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాగరాజును ఎన్నుకొన్నారు. కురబలకోట గ్రామ కమిటీ అధ్యక్షునిగా చలపతి ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి కూసా మోహన్‌రెడ్డి, అయూబ్‌బాషా, లక్ష్మన్న, ముస్కిన్‌వల్లి, హోటల్‌నాయుడు, నాగరత్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటికి అంగళ్ళు విద్యార్థి

కురబలకోట, జూన్ 24 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళు హైస్కూల్‌కు చెందిన గుర్రాల భవ్యశ్రీ త్రిబుల్‌ఐటికి ఎంపికైనట్లు ఎంఈఓ-2 శ్రీనివాసులు తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనపరిచింది. దీంతో త్రిబుల్‌ఐటికి ఎంపిక కావడంతో భవ్యశ్రీని ఎంఈఓ ద్వారకనాథ్, ఎంఈఓ -2 శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ఛైర్మెన్‌లు అభినందించారు.

# మహిళా సంఘాలకు ఇండియన్ బ్యాంక్ అండ

తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః



మండలం లోని మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో ఇండియన్ బ్యాంక్ అండగా నిలుస్తుందని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్‌తో కలిసి పలు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల డాక్యుమెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో మాట్లాడుతూ సభ్యులు రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలు తీసుకున్న రుణాన్ని సద్వినియోగం చేసుకొని పాడియావులు, గొర్రెలు, చిన్న వ్యాపారాలు చేసుకుని తిరిగి సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. వీరి వెంట సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తీర్మానం మేరకు చర్యలు తీసుకుంటాం

చాపాడు. జూన్ 24. ప్రభాతవార్త :
మండలంలోని చియ్యపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ సందర్శించారు. 3,4,5, తరగతులు చదివే విద్యార్థులను మోడల్ స్కూల్ లోకి విలీనం ఆపాలని పలుసార్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు, నిరసనలు చేపట్టడం జరిగింది. దీంతో గత శుక్రవారం డీఈవో పాఠశాలను సందర్శించి పాఠశాలను దత్తత కు తీసుకొని పాఠశాల అభివృద్ధి కి సహకరిస్తానని తెలిపారు. మంగళవారం మరోసారి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, బోధన సిబ్బంది వంటి అంశాలపై ఆరా తీయడంతో పాటు, విలీనాన్ని ఆపాలని తల్లిదండ్రులు కోరగా తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి తీర్మానం చేస్తామన్నారు. కమిటీ నిర్ణయం మేరకు కమిషనర్ కు నివేదిక పంపించి విద్యార్థులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈయన వెంట ఎంఈఓ1 రవిశంకర్, ఎంఈఓ 2 వంశీకృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు, రాయచోటి తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్ ఘన సన్మానం చేశారు. మంగళవారం బెంగుళూరు నుండి కలికిరికి విచ్చేస్తూ మార్గమధ్యం లోని చీకిలబైలు చెక్‌పోస్టు వద్ద కిరణ్‌కుమార్‌రెడ్డికి పఠాన్‌ఖాధర్‌ఖాన్‌న శాలువతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పఠాన్‌ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యంగా పీలేరు నియోజకవర్గాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేశారని తెలిపారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడమే ధ్యేయం



ముద్దనూరు, జూన్ 24, ప్రభాతవార్త:
వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో రైతులను నడిపించడమే ప్రభుత్వ ధ్యేయం అని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండలంలోని కొలవలి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి నూతన పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు వెంకట రమణ, గ్రామ సర్వేయర్ గఫార్ బాష, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వైయస్సార్సీపి కార్యకర్త మృతి

సుండుపల్లె, జూన్ 24, ప్రభాత్వార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి సమయంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. మండల పరిధిలోని మాచి రెడ్డి గారి పల్లె గ్రామపంచాయతీ చిన్న బిడికి గ్రామానికి చెందిన సుబ్బారామ నాయక్ ద్విచక్ర వాహనంలో సుండుపల్లె నుండి తన స్వగ్రామానికి వెళ్తూ ఉండగా బెస్త పల్లె బుడుదేటి పల్లె మార్గమధ్యంలో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో సుబ్బారామ నాయక్ (60) అక్కడికక్కడే మృతిచెందాడు. అతనితోపాటు వెనుకున్న వ్యక్తికి గాయాలుగా కాగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తులను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మృతుడి ఇంటికి చేరుకొని సుబ్బరామ నాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈయన వెంట మండల వైసీపీ కన్వీనర్ రామస్వామి రెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఆరం రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, మండల బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, గిరిజన అధ్యక్షుడు చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సమస్యలపై పోరు చేసే అర్హత వైకాపాకి లేదు

## టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షుడు పోలి శివకుమార్

రాజంపేట జూన్24 ప్రభాతవార్త
ఐదేళ్ల వైకాపాలనలో యువతను సర్వ నాశనం చేసి, ఒక ఉద్యోగం లేకుండా చేసిన ఘనత వైఎస్ఆర్ పార్టీదే అని, నేడు యువతకు అన్యాయం జరిగిందని పోరు చేయడం సిగ్గుచేటని టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలి శివకుమార్ ఒక ప్రకటనలోధ్వజమెత్తారు. యువత పోరు చేసే అర్హత వైకాపాకు లేదన్నారు. యువతను అన్ని విధాల దగా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ వైకాపా పార్టీ యువత సమస్యలపై పోరు చేసే అర్హత కోల్పోయిందని తెలియజేశారు. 2018 లో ఆరు లక్షల మందికి "నిరుద్యోగ భృతి" ఇస్తే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క కలం పోటుతో రద్దు చేసిన జగన్, ఈరోజు నిరుద్యోగ భృతి ఇంకా ఇవ్వలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వకుండా, కూటమి ప్రభుత్వం వచ్చి 17వేల టీచర్ ఉద్యోగాలు ఇస్తుంటే కొన్ని లక్షల ప్రైవేటు ఉద్యోగాలు వస్తుంటే వైసిపి ధర్నాలు చేయడానికి ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం చివరి సంవత్సరంలో ఇంజనీరింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 3400 కోట్లు బకాయిలు పెట్టేసి వెళ్లిపోయిన వాళ్ళు, నేడు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ధర్నాలు చేయడానికి సిగ్గు లేదా అన్నారు. వీళ్ల చేసిన బకాయిలు టిడిపి ప్రభుత్వం తీరుస్తుందన్న విషయం మర్చిపోయినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారిగా గిరీష

పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:



పీలేరు మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపులలో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన డాక్టర్ యం రమేష్ రెడ్డి కె.వి పల్లి మండలంలోని గ్యారంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లగా సదుం మండలంలో చేరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డా:యల్.శ్రీ గిరీష తలుపుల పిహెచ్ సి కి బదిలీపై వచ్చారు. ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీలు విదితమే ఈ సందర్భంగా గిరీషని తలుపుల వైద్య ఆరోగ్య అధికారులు మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

సిద్ధవటం జూన్ 24 ప్రభాతవార్త
మండలంలోని సిద్దవట్టంరైతు సేవా కేంద్రం లోనీ వెలుగుపల్లి , జంగాలపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, బి.వి.శివకుమార్, మండల వ్యవసాయ అధికారి కే రమేష్‌రెడ్డి లు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ ఎం నాగరాజ పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు అని తెలిపారు. జింక్ సల్ఫేట్, జిప్సం 50 సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాజంగాలపల్లిలో వరి ప్రధాన పంట. ఉత్తమ యాజమాన్య పద్ధతులు వివరించారు. వరి నారు నాటుట కు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలి. రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుంది. అలాగే కాలి బాటలు, నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. 80 సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది.



# సీపీఐ మండల కార్యదర్శిగా రవి కుమార్

పోరుమామిళ్ల రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:



సిపిఐ మండల కార్యదర్శిగామూడో సారి బాలదాసరి రవి కుమార్ ఎన్నికయ్యారు. పోరుమామిళ్ల పట్ట ణంలోని ఎస్టీయూ భవనంలో జరిగిన 10 వ సీపీఐ మహాసభ లో ఈ ఎన్నిక జరిగిందని, ఇందులోవరు సగా మూడవసారి సిపిఐ మండల కార్యదర్శిగా రవికుమార్, సహాయ కార్యదర్శిలుగా కోడూరుకేశవ, ఫిరోజ్ లతోపాటు 22 మందిసభ్యులతోఏక గ్రీవంగా నూతన మండల కమిటీ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా రవి కుమా ర్ మాట్లాడుతూ ప్రజల సమ స్యల కోసం, కార్మిక, శ్రామికవర్గాలకోసం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, విద్యార్థియువజనసమస్యల పై ఎర్రసైనికుని పనిచేస్తూసీపీఐపార్టీ పటిష్టం కోసంశ్రమిస్తున్నామన్నారు. ఒకకార్యకర్తగా విద్యావంతుడు, సమస్యలపై పట్టుదలని విక్రమార్కు డిగాపనిచేస్తున్నకార్యకర్తగా .ఎదుటివారిని ఆప్యాయంగా పలకరించి వారిసమస్యలను పరిష్కరించడంలో ముందు వరదలో ఉన్న వ్యక్తిగా రవికుమార్ మూడోసారి సిపిఐ మండల కార్యదర్శిగా ఎన్నికవ్వడం మండల ప్రజలు అభినందనలు తెలిపారు. వారికి తోడుగా ప్రతిని త్యం అందుబాటులో ఉన్న వ్యక్తి కోడూరు కేశవ, ఫిరోజ్ లు సహాయ కార్యదర్శిలుగా పనిచేయడంలో మండల సమగ్ర అభివృద్ధి దేంగా పనిచేసి పార్టీ లక్ష్యాన్ని నెరవేర్చుతా మని తెలిపారు.

# ఆది లక్ష్మమ్మకు నివాళు

పోరుమామిళ్ల రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లి గ్రామ వాస్తవ్యులు తుమ్మలగట్ల హుస్సేనయ్య తల్లి ఆది లక్ష్మమ్మ మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. వీరి మృతదేహానికి బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి, వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల వైయస్సార్ సిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు తనిఖీ చేసిన ఎంపీడీవో




కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:
మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో భానుమూర్తిరావు, ఏపీవో మంజుల తనిఖీ చేశారు. మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ, మల్లిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో రైతు వెంకట రమణారెడ్డి చేపట్టిన కంపోస్ట్ పిట్స్ పనులను మంగళవారం ఎంపీడీవో, ఏపీవోలు పరిశీలించారు. అనంతరం మర్రికుంటపల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధిపనులను పంచాయతీలోని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులు లేవని వలసలు వెళ్లకుండా వారిని ఆదుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇప్పటికే పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల తొట్లు పశువుల దాహార్తి తీరుస్తూ సత్ఫలితాలిస్తున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు వేగవంతం చేయాలని ఉపాధి సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కలికిరి సీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు

కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:



కలికిరి మండల కేంద్రంలో ఉన్న సీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు సూపరింటెండెంట్ డా.వై.పవన్ కుమార్ అందిస్తూ అటు ప్రజా ప్రతినిధులు, ఇటు గ్రామీణ ప్రాంత ప్రజలచే శభాష్ అనిపించుకుంటున్నారు. కలికిరి సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన పవన్‌కుమార్ కలికిరి ఆసుపత్రి అభివృద్ధిపైన, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కాన్పులకు వచ్చే గర్భవతులకు ఆసుపత్రి గైనకాలజిస్ట్ ఆశా లత కాన్పులు చేసి తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండేలా వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల కలికిరి సీహెచ్‌సీని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తనిఖీ చేసి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని పక్క ఆసుపత్రులకు పంపించకుండా చూడాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ పవన్‌కుమార్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం పట్ల చర్యలు చేపట్టారు. దీంతో సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పనితీరు పట్ల అటు ప్రజా ప్రతినిధులు, గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం ఆయన సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యలపై డిప్యూటీ తహసీల్దార్ ప్రత్యేక దృష్టి



కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:
మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుంచి రెవెన్యూ సమస్యలపై వచ్చిన ప్రజల పట్ల డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నారు. కలికిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించి రెవెన్యూ సమస్యలపై రైతుల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అప్పటికప్పుడే వీఆర్వోల సమక్షంలో పలు సమస్యలు పరిష్కరించారు. మరికొన్నింటిని వీఆర్వోల సమక్షంలో గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని బాధితులకు డీటీ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులకు, ప్రజలకు రెవెన్యూ సమస్యలపై ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా తహసీల్దారు కార్యాలయంలో తనను సంప్రదిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని దళారులను నమ్మవద్దని పేర్కొన్నారు. అదే విధంగా రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీల పట్ల వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కళాశాలలో చేరేందుకు, పాఠశాలలకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సురేష్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దశరథ, నరేష్ కుమార్, గౌరీ, ఆదిలక్ష్మి, శిల్పకుమారి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ తో కలిసిన నల్లారి

పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త ;
అమరావతి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. పీలేరు నియోజకవర్గ ప్రజల మద్దతుతో 2024లో విజయం సాధించిన తర్వాత కూడా అదే ఉత్సాహం సేవా తపనతో కొనసాగుతున్నా మని ప్రజల అభి ప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# వాహనాల తనకీ చేసిన ఎస్సై నారాయణ స్వామి



పులివెందుల, జూన్24, ప్రభాత వార్త:
పులివెందుల పట్టణంలో మంగళవారం అర్బన్ ఎస్సై నారాయణ స్వామి వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళి నాయక్ సూచన మేరకు సాయంత్రం పట్టణం లోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల రికార్డులు, చోదకుల యొక్క లైసన్సులు తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసన్సు లేని వారికి వాహనాలు ఇవ్వద్దు అని ,అతివేగంగా వాహనాలు నడపవద్దు అని ట్రాఫిక్ కు అంతరాయం కల్పించకూడదు అని అలాగే ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీస్ ,ప్రెస్ స్టిక్కర్లు ఉన్న వాహనాల్ని నిలబెట్టి ఖచ్చితం కాని వాటిని తీయించారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు అని సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు హెల్మెంట్ తప్పనిసరి వాడాలని సూచించారు. రికార్డులు లేని వారి పైన జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు, హోమ్ గార్డ్ లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎంపీడీవోకు వినతి

పెండ్లిమర్రి, జూన్ 24, ప్రభాతవార్త:
మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గ్రామ స్థాయిలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, సర్వశిక్ష అభియాన్ పనులను క్షేత్ర స్థాయిలో చేస్తున్నామని వీటితో పాటు ప్రభుత్వం ఇస్తున్న పలు సర్వేలు, బీఎల్ఓ డ్యూటీలు ఏక కాలంలో నిర్వహిస్తున్నామని మాకు ఆరు సంవత్సరాల సర్వీసు కాలం ముగిసినా నేటికీ ప్రభుత్వం వారు మాకు తగు పదోన్నతులు కల్పించడం లేదని ఎంపీడీవోకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అలాగే పలు సమస్యలపై వారు ఏకరవు పెట్టారు. డీఎస్సీ ద్వారా నియామకం అయిన వేరే ఉద్యోగులు ఎవరికీ లేని సొంత మండలంలో పని చేయకూడదు అనే నిబంధనమాకు అమలు చేశారు. ఈ విషయంపై స్పష్టత లేనందున ఇంజినీరింగ్ అసిస్టెంట్లమైన మేము గ్రామ స్థాయిలో అయోమయ స్థితిలో ఉన్నామన్నారు. తమ సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదించాలని వారు కోరుతున్నారు.

# పాముకాటుతో మహిళా మృతి

పులివెందుల, జూన్24, ప్రభాత వార్త:



మండల కేంద్రమైన సింహాద్రిపురం లోని ఎస్సీ కాలనీలో పాముకాటుతో ప్రమీల(57) మహిళ మృతి చెందింది. స్థానికులు బంధువుల కథనం మేరకు మంగళవారం తమ ఇంటి వద్ద బట్టలు ఆరేస్తుండగా పాము వచ్చి కాటు వేసింది. ఇది గమనించిన స్థానికులు పులివెందుల లోని ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కుమారులు మహేష్, పవన్ ,చిన్న లు ఉన్నారు. పాముకాటుతో మృతి చెందడంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అడ్మిషన్స్ డ్రైవ్‌లో విద్యార్థుల సంఖ్య ను పెంచాలి



వేంపల్లి :జూన్ 24:(ప్రభాత వార్త )
ప్రతి ఉపాధ్యాయులు అడ్మిషన్స్ డ్రైవ్ లో పాల్గొని విద్యార్థుల సంఖ్య ను పెంచాలని మండల విద్యాశాఖ అధికారి ( వెంకట రామి రెడ్డి తెలిపారు.. మంగళవారం వేంపల్లి లో నే జడ్పీ ఉర్దూ. మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఉర్దూ భారతి పాఠశాల ల ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్బంగా జులై 12 వ తేది వరకు అన్ని పాఠశాల లో విద్యార్థుల సంఖ్య పెంచు టకు ప్రభుత్వం సమయం ఇచ్చిందాన్నారు.. అలాగే పాఠశాల లో సంసీద్ కార్యక్రమం పై అయన ఉపాధ్యాయ లకు సమీక్షా నిర్వహించారు. పాఠశాల లో నీ రికార్డు లను తనిఖీ చేశారు. మధ్యాహ్నభోజనం పై ఆరా తీశారు. ప్రతి ఉపాధ్యాయులు సమయంలో పాఠశాల కు రావాలి సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ పాఠశాల హెచ్ ఏం ప్రసాద్, మోడల్ ప్రైమరీ పాఠశాల పి ఎస్ హెచ్ ఏం లు అమ్మని, శ్రీనివాసులు ఏం ఐ ఎస్ కో ఆర్డినేటర్ అబ్దుల్. ఉపాధ్యాయులు షకీలా, ఫరీదా, గౌసియా. తదితరులు పాల్గొన్నారు..

# పులివెందుల రైతులపై దృష్టి పెట్టండి

వేంపల్లి: జూన్ 24 (ప్రభాత వార్త):
రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి ఉద్దేశించి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన మరియు కృషొన్నతి యోజనలను పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ రెండు కేంద్ర ప్రాయోజిత పథకాలు రైతుల సంక్షేమం కోసం రూపొందించబడ్డవి. వీటి క్రింద సాంకేతికత, మార్కెటింగ్, నిల్వ గోదాములు, వ్యవసాయ యంత్రాల ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం పులివెందుల నియోజకవ్వర్గ వేంపల్లి మండలంలోని వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ మునుపటి (2019 , 2024) లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టాలు తలెత్తుతున్నాయి. రైతుల నష్టాన్ని తగ్గించడానికి మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. పులివెందుల నియోజకవర్గం లో అసలు ఈ పథకాల అమలు జరిగిందా? ఎవరికి ఎలాంటి లబ్ధి అందిందో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని, 21 జూన్ న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.119, కోట్లు విడుదల చేసిందని పులివెందుల నియోజకవర్గానికి ఎంత వచ్చిందని ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పథకాల ప్రయోజనాలు ప్రజల వద్దకు చేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రైతులకు అండగా ఉండే ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వం అవుతుంది. రైతులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి జీవితాల్లో వాస్తవిక మార్పు తీసుకొచ్చే విధంగా చర్యలు ప్రభుత్వం చేపట్టాలని ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి, చక్రాయపేట మండల అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిస్సాన్ సెల్ నాయకులు బద్రీనాథ్, జిల్లా నాయకులు వేమా రాజా, తిరుమలశెట్టి వేమయ్య, ఉత్తన్న, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని భూ ఆక్రమణలపై విచారణ చేపట్టండి

ప్రొద్దుటూరు జూన్ 24, ప్రభాతవార్త

భూ ఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో 10 సెంట్లు ప్లాటు కొనుగోలు చేసి నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో కొత్తపల్లె సర్పంచ్ మరియు వార్డు కౌన్సిలర్ అనుచరులు స్థలము మాది దాడి చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో బిసిలకు, దళితులకు రక్షణ వుంటుందని, వారి ఆస్తులను కాపాడతామని చెప్తారని, కానీ బిసి వ్యక్తి భూమిని టిడిపి నాయకులే ఆక్రమించి, అతనిపై దాడి చేయడం, అతని భార్యను దూషించడం ప్రొద్దుటూరులో జరిగిందని వివరించారు. ఎంపీపీ ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన టిడిపి నాయకులు సరైన పత్రాలు తీసుకురాలేక కేవలం సెటిల్మెంట్కు మాత్రమే పిలుస్తున్నారన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో భూ ఆక్రమణలు, భూసంబంధిత నేరాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. గతంలో సర్పంచు తమ పార్టీ వాడే కదా అని ఎవరైనా టిడిపి నాయకులు తనను ప్రశ్నించవచ్చని తమ మనిషిగా ఉన్నప్పుడే భూ అక్రమాలకు పాల్పడినందుకే అవినీతి చేశాడని దూరం పెట్టామన్నారు. మ



నిషి తమ వాడుగా ఉండేవాడని అవినీతి మాత్రం తమది కాదన్నారు. ఇంత అవినీతి జరుగుతున్న ఎమ్మెల్యే వరద పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఒక ఎంపీపీకి చెందిన స్థలానికి భద్రత లేకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారని విమర్శించారు. దీనిపై స్టాంపు మరియు రిజిస్ట్రేషన్ ఐజి కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామొద్దీన్, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, ఎంపిటీసీ ఓబయ్య, గోపవరం ఉపసర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి, నాయకులు అబ్దుల్, బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలతో తనపై బురదజల్లే ప్రయత్నం రాచమల్లుకు తగదు

ప్రొద్దుటూరు జూన్ 24 ప్రభాతవార్త

కొత్తపల్లె పంచాయతీ పరిధిలో భూ అక్రమణలు జరుగుతున్నాయని పదే పదే తనపై అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి తగదని కొత్తపల్లి సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు తనపై చేసిన భూ ఆక్రమణల విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. పంచాయతీ పరిధిలో ఎవరి భూమి నైనా తాను ఒక సెంటు ఆక్రమించాలని ఎవరితోనైనా చర్చించగలుగుతారా అని ప్రశ్నించారు. అలాంటి భూ ఆక్రమణలు ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబానికి చెల్లిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలో ఎంతోమంది రాచమల్లు బాధితులు ఉన్నారని విమర్శించారు. గత రాత్రి కొత్తపల్లి పంచాయతీలో ఎంపీపీ శేఖర్ యాదవ్ కౌన్సిలర్ మునీర్ ల మధ్య భూ వివాదం తనకు ఎలాంటి సంబంధం లేదని కానీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు తనకు అంటగట్టి తనపై అసత్య ఆరోపణలు చేయడం నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు కేవలం రాజకీయంగా ప్రజలలో అటు పార్టీలో తన వ్యక్తిత్వాన్ని బలహీనపరిచేలా విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిజంగా మీకు కొత్తపల్లి పంచాయతీలో పోటీ చేసి గెలవాలంటే ఇలాంటి నీచమైన ఆరోపణలు మాని తనపై ఎన్నికల పోరాటంలో సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పొట్టు లక్ష్మిరెడ్డి, వెల్లాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పట్ల తాసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ



రైల్వేకోడూరు రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలో ఇటీవల భూ సమస్యలు విపరీతంగా రావడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే అమర్నాథ్ ప్రత్యేక ముఖ్యంగా గ్రీవెన్స్, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే సంబంధిత అర్జీదారుల సమస్యల పట్ల ఆయన ఇరువర్గాలతో చర్చించి సామరస్యంగా భూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. గతంలో సమస్యలు విపరీతంగా ఉండడంతో పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అమర్నాథ్ ప్రత్యేక శ్రద్ధతో అర్జీదారులతో చర్చించి అత్యవసరమైతే వివాదస్పదమైన స్థలాల వద్దకు వెళ్లి ఇరువర్గాలను పిలిపించి న్యాయబద్ధంగా ఆయన సమస్యలను పరిష్కరింపజేసేందుకు శ్రీకారం చుట్టారు. రైల్వే కోడూరు మండలంలోని 21 పంచాయతీలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు అమర్నాథ్ తమ సిబ్బందితో చర్చించి వేగంగా సమస్యలను పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిపి, ఆర్ ఐ లక్ష్మీదేవి, వీఆర్వోలు దర్బార్ భాష అరవ వెంకటయ్య, రఘుపతి రాముడు యోహాను తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులు సూచనలను పాటించాలి



రైల్వేకోడూరు రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని చియ్యవరం గ్రామంలో వ్యవసాయ అధికారి సందీప్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరి జొన్న ఇతర ప్రాధాన్యత పంటల సాగు పద్ధతులు సంయోచిత మందుల వాడకంపై మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రైతులకు నేరుగా పొలాల్లో వివరాలు అందిస్తూ మేలు చేసే సాంకేతికలను వివరించారు. పంటలలో వచ్చే తెగుళ్ల, పోషక లోపాలపై అవగాహన కల్పించారు. తద్వారా సమయానికి చికిత్స చేసుకోవడం ద్వారా దిగుబడి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# విజన్స్ సంస్థచే విద్యాసామాగ్రి పంపిణీ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ మంగళవారం జరిగింది. రాజంపేటలోని మందరం కొత్త ఇండ్లు ఎంపీపీ పాఠశాల నందు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు విద్యాసామగ్రి పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు రబ్బర్లు తాగునీటి బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండి జ్ఞానం అలవర్చుకోవాలని అది పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించినప్పుడే సమాజంలో వారు మంచి పౌరులుగా తీర్చిదిగుతారని అలాగే ప్రతి విద్యార్థి కూడా తల్లి తండ్రి గురువు దైవం పాటించాలని వారు తెలిపారు. విషం స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ పిల్లల విద్యాసామగ్రిని చక్కగా వినియోగించుకొని బాగా చదివి ఉన్నత స్థితికి ఎదిగి తిరిగి సమాజానికి సేవ చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విజన్ స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేశుడి విగ్రహం అపహరణ - స్థానికుల్లో ఆందోళన

పెనగలూరు జూన్ 24 ప్రభాతవార్త

మండలం, అత్తిగారిపల్లి స్థానికంగా ప్రజల ఆస్తికతకు చిహ్నంగా నిలిచిన గణేశుని విగ్రహం అదృశ్యమైంది. గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగు తరాలుగా పూజలు అందుకుంటున్న గణేశుడి విగ్రహాన్ని సోమవారం గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఈ సంఘటన స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగించింది. "తొలి తరం నుంచీ గణపయ్యను గౌరవంగా పూజించుకుంటూ వచ్చాం. ఇప్పుడది కనుమరుగవ్వడం మనసుకు బాధ కలిగిస్తోంది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు.

# ట్రిబుల్ఐటీలో సత్తా చాటిన విద్యార్థులు

పెనగలూరు జూన్ 24 ప్రభాతవార్త




మండలంలో ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్లో 2025 26వ సంవత్సరానికి ముగ్గురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీట్లు పొందడంతో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తపరిచారు కడప మోక్షిత చౌదరపు సుధీర్ లకు కడప జిల్లాలోని ఇడుపులపాయ లో ఉన్నటువంటి ట్రిబుల్ ఐటీ లో సీట్లు పొందగా మారం రెడ్డి మోక్షప్రియ ప్రకాశం జిల్లా ఒంగోలులోని ట్రిబుల్ ఐటీ లో సీట్లు పొందారు విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి ఆశీర్వదించారు

# ఫీజుల దోపిడీని కట్టడి చెయ్యాలి



ఎడ్యుకేషన్ జూన్ 24 ప్రభాతవార్త :

జిల్లా పరిధిలోని కడప నగరం,ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కమలాపురం, పులివెందుల ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో కడప,ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓలు విఫలమయ్యారని వారి తీరును నిరసిస్తూ మంగళవారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న మాట్లాడుతూ సిబిఎస్ఈ, ప్రైమరీ తదితర పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నాయని, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ టెస్ట్ లు విద్యార్థులకు పెడుతూ మోసం చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ డిఈఓ లు విధులు నిర్వహిస్తున్నారా లేదో అర్థం కావడం లేదు అన్నారుఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు మహేష్, శ్రీను, శివ, యశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషను సులభంగా నేర్చుకునే పుస్తక ఆవిష్కరణ

రాయచోటి జూన్ 24 ప్రభాతవార్త



తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న ఉర్దూ ప్రథమ భాషగా ఎంచుకున్న విద్యార్థులకు ఉర్దూ భాషను సులభంగా నేర్చుకొనే పుస్తకాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తమ కార్యాలయం నందు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకంఅజీజియ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున ప్రచురించబడిందని మరియు దీని రచయిత అబ్దుల్ వహీద్ గారు పిల్లలకు పెద్దలకు సులభంగా ఉర్దూ భాష నేర్చుకునే విధంగా పుస్తకాన్ని తయారు చేశారని తెలియజేశారు. అలాగే నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు విద్యార్థిని విద్యార్థులకు చాలా అవసరమని భాష అందరికీ చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఉర్దూ భాషను సులభంగా నేర్చుకుంటారని ఈ సందర్భంగా రచయితను ప్రశంసించారు. ఇందులో రాయచోటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రశేఖర్ మరియు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ షేక్ మొహమ్మద్ హాషిం పాలెం రాజా, గోపాల్, బాబా ఫక్రుద్దీన్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్తినుల ఖాళీలు బర్తి

తొండూరు జూన్ 24 ప్రభాతవార్త:

తొండూరు మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 2026 విద్యాసంవత్సరానికి కాను మిగిలి ఉన్న ఖాళీలు ఆరవ తరగతి ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి 9వ తరగతి విద్యార్థుల ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ కొరకు ప్రవేశాల కోసం బుధవారం చిన్నచౌక్ లోని గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉషారాణి తెలియజేశారు. కావున విద్యార్థిని, తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు పరీక్ష కు హాజరై మిగిలిన సీట్లను పూర్తి చేస్తామని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం



రామసముద్రం జూన్ 24 ప్రభాతవార్త

హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయురాలుగా రెండేళ్లు బాధ్యతలు నిర్వహించి బదిలీ అయిన సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు రామసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధమ్మ మాట్లాడారు. బదిలీ అయిన ఉపాధ్యాయురాలు హసీనా బేగం సేవలు మరువలేని వని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల చేయూతకు మేడం ఎంతో కృషి చేసినట్లువారు కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఎంటిఎస్ ఉపాధ్యాయురాలు హసీనా బేగంకి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఎస్టియు ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శి సురేష్ నాయకులు మనోహర, జగన్నాథ్ రెడ్డి, కేశవ కుమార్, నరసింహులు, ప్రకాష్ రెడ్డి, శివ శంకర, వై నరసింహులు, వసంత, ఎమ్మార్సీ సిబ్బంది అన్వేష్, నాగరాజా, అనిత, సుధాకర్ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను సక్రమంగా బడికి పంపించాలి..

సుండుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దినేని కాల గ్రామం బెస్తపల్లిలోని ఉర్దూ పాఠశాల నందు తల్లిదండ్రుల సమావేశం గ్రామ టిడిపి నాయకుడు ఖాదరవల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను సకాలమునకు పాఠశాలకు పంపాలని, స్కూల్ అయిపోయిన తర్వాత ఇంటికి వచ్చినప్పుడు పిల్లల దగ్గర క్రమం తప్పకుండా హోంవర్క్ చేయించాలని తల్లిదండ్రులకు తెలియజేశాడు, ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుడు ఉన్నాడని ఇంకొకరు కావాలని తల్లిదండ్రుల కోరగా ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎస్ జానీ, ఎస్ మహారాజ్, ఎస్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె



మానవహారంగా నిరసన తెలుపుతున్న కార్మికులు

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం సమ్మెను యదావిధిగా కొనసాగించారు. పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి బెంగుళూరు బస్టాండులో మానవహారంగా నిలబడి నిరసనలు వ్యక్తం చేశారు. సమ్మె కార్యక్రమంలో జేఏసి నాయకులు ఎంఎస్.కన్నయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో, వీధిలైట్లు, తాగునీటి సరఫరాను బంద్ చేసి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిల్లోనూ 51రోజులుగా శాంతియుత సమ్మె నిరసన చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరి స్తొందన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంజనీరింగ్ కార్మికులు జేఏసి అధ్యక్షులు ఎస్.కె.రెడ్డప్ప, జేఏసి నాయకులు ఎంఎస్ ఎస్.కన్నయ్య, నాగరాజు, గోపాల్క్రిష్ణ, సజాద్కుమార్, బాలక్రిష్ణ, కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

## రాష్ట్ర మంత్రి భరత్కు బివైఎస్ నాయకులు వినతి

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



ఫిర్యాదు చేస్తున్న బివైఎస్ నాయకులు

మదనపల్లెలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టి జి.భరత్, ఏపిఐఐసి ఛైర్మెన్ రామరాజుకు బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ ఫిర్యాదు చేశారు. మంగళవారం విజయవాడలో వారిని కలసి బివైఎస్ ఆధ్వర్యంలో ఆయన ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ కొంతమంది ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు పరిశ్రమల కోసం స్థలాలను తీసుకొని పరిశ్రమలు కాకుండా కమర్షియల్ పర్పస్ కోసం వాడుతున్నారని, నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తూ సెల్లార్లను నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అక్రమ భవన నిర్మాణలపై సంబంధిత అధికారులుకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. ఇండస్ట్రీయల్ ఎస్టేట్లో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మంత్రి, ఏపిఐఐసి ఛైర్మెన్ స్పందించి సంబంధిత అధికారులు విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అక్రమ భవన నిర్మాణాల పనులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బివైఎస్ నాయకులు హరిక్రిష్ణ, నిజాముద్దీన్లు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఎన్ఆర్ఐ దండు శేఖర్రెడ్డి

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



జగన్ను కలిసిన శేఖర్రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి ఎన్ఆర్ఐ దండు శేఖర్రెడ్డి మంగళవారం తాడేపల్లెలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి మేధావులను వైసిపి వైపు ఆకర్షించేలా చూడాలని జగన్మోహన్రెడ్డి సూచించారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో వైసిపికి పూర్వ వైభవం వచ్చేలా చూడాలన్నారు. తనకు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా మేధావులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, యువకులు వైఎస్ఆర్ సిపి వైపు ఆకర్షింప చేసేలా కార్యక్రమాలు జరపాలని సూచించారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాదికావస్తున్నా నెరవేర్చలేదని ఈ హామీలు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# మంత్రిను కలిసిన కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



మంత్రిని కలిసిన జబ్బల శ్రీనివాసులు

రాష్ట్ర వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను రాష్ట్ర కురబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మంగళవారం విజయవాడలో కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో సత్యసాయి జిల్లా ధర్మవరం నందు రాష్ట్ర కురబ, కురవ, కురుమ సంఘం జిల్లా కురబ యువత సంఘం సంయుక్తంగా నిర్వహించబోవు కురబ యువగర్జన కార్యక్రమాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి మంత్రి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కురబ పెద్దలు హాజరు కావాలని సూచించడం జరిగిందన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి విజయవంతానికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ సంఘం చిరుతల విఠల్గౌడ్, రాష్ట్ర కురబ యువత అధ్యక్షులు కాటమయ్య, సత్యసాయి జిల్లా కురబ యువత అధ్యక్షులు అనీల్గౌడ్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, జూన్ 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బజారు వీధిలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ధ్రాన అర్చకులు కులశేఖర్ బటర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి అర్చనలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామిదర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి




చాపాడు. జూన్ 24. ప్రభాతవార్త :

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమన్వయంతో పరిష్కరించాలని ఎంపీపీ లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సభాభవనం నందు సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందించే అధికారులు కరువయ్యారని అ సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ వ్యవస్థ అధ్వానంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు ఇంచార్జ్ పాలనుతోనే కొనసాగుతుందని విద్యుత్ ఫిర్యాదులపై స్పందన కరువైందన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై నందున రైతులకు సకాలంలో విత్తనాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర కిషోర్, ఏవో రామానుజన్, తహసీల్దార్ రమాకుమారి వ్యవసాయ అధికారిని దేవీ పద్మలత, విద్యాశాఖ అధికారి రవిశంకర్, వెలుగు ఏపిఎం శ్రీధర్, ఉపాధి ఏపీఓ జగదీశ్వర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ఇన్చార్జి ఎంపీడీవోగా థామస్ రాజా



తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త :

మండల ఇంచార్జ్ ఎంపీడీవో గా ఏవో థామస్ రాజా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. థామస్ రాజా మాట్లాడుతూ తంబళ్లపల్లె మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్యాలయ సిబ్బంది తోబాటు అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. థామస్ రాజాను ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తో పాటు ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది బదిలీ ఎండిఓ ఉపేందర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో థామస్ రాజాలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి మహిళా సంఘ సభ్యులు, కార్యాలయ సిబ్బంది ఖయ్యాం, సౌమ్య, ఫామీద, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 25న వీఆర్ఏల సమ్మె



సుండుపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వి ఆర్ ఏ లు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 25వ తేదీ నా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు వారి సమస్యలపైన ధర్నా చేయుటకు 24వ తేదీన తహసీల్దార్ మహబూబ్ చాంద్ కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ మండల అధ్యక్షుడు నాగరాజ, ఉపాధ్యక్షుడు అల్లాబకష్, మరియు రామచంద్ర, యస్. రమణ, రెడ్డన్న, హేమంత్, శంకరయ్య, మగ్బుల్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డికి సన్మానం.

తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త :

పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డిని టిడిపి పార్లమెంట్ బీసీ నాయకుడు కన్నెమడుగు బాబు, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజులు పూల మాలలు, దుశ్శాలవులతో ఘనంగా సన్మానించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణపై సహకరించాలని కోరగా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి స్పందించి తంబళ్లపల్లె మండలం నేర రహిత ప్రాంతంగా చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఏఎస్ఐ నరసింహులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబును కుప్పానికి వెళ్లనీయకుండా నాడు నిర్బంధం

**లోకేష్ పాదయాత్రకు అడుగడుగున అడ్డంకులు**

**నిండుప్రాణాలు తీసి పశ్చాత్తాపం పడని జగన్**

**మానవత్వం గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదు**

**తల్లి చెల్లినే పట్టించుకొని వ్యక్తి ప్రజల్నిపట్టించుకుంటాడా**

**జీవో నెంబర్ 1 తెచ్చినప్పుడు ప్రజాస్వామ్యం గురించి తెలియదా**

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల,జూన్24,ప్రభాత వార్త:**
గత వైసీపీ పాలనలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గానికి కూడా వెళ్ళనీయకుండా బెంగళూరు ఆంధ్ర సరిహద్దులో గంటల పాటు పోలీసులను అడ్డుపెట్టినది మరిచావా, తల్లి చెల్లినే కాళ్ళ తన్నినవాడు ప్రజలను పట్టించుకుంటాడు అనుకోవడం భ్రమ అని మానవత్వం గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదని, గతంలో జీవో నెంబర్ ఒకటి తెచ్చినప్పుడు ప్రజాస్వామ్యం గురించి తెలియదా అని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని తన నివాసం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటలు అర్థరహితంగా ఉన్నాయని,బెట్టింగ్ లు ఆడి అప్పుల బారి నుంచి తప్పించుకోవడానికి ఆత్మహత్య ప్రయత్నం చేసి చనిపోతే అక్కడికి వెళ్లి దానిని రాజకీయం చేయడం ,తన కారు కింద పడి సాంబయ్య అనే దళితుడు మృతి చెందితే ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండి విమర్శలు రావడంతో అంబటి ద్వారా పది లక్షలు పంపి మేము అందుకున్నాం అని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా పరామర్శించే హక్కు మరియు ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా ఏలాంటి షరతులు ఉండవని కానీ కూటమి ప్రభుత్వం అక్రమ నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెడుతున్నా రని జగన్మోహన్ రెడ్డి అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ ఒకటిని తీసుకు వచ్చి చంద్రబాబు నాయుడు బెంగళూరు నుంచి కుప్పం వస్తూ ఉంటే కర్ణాటక సరిహద్దులలో పోలీసు అధికారులను అడ్డుపెట్టుకొని రానీయకుండా రాత్రంతా డ్రామా చేయడం వాస్తవం కాదా అన్నారు.అదే విధంగా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో మైకులు కుర్చీలు లాక్కోవడం లాంటి చర్యలు చేపట్టి అడుగడుగున అడ్డుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.యువగళం పాదయాత్రలో నువ్వు చేయించిన దౌర్జన్యాలు మరిచిపోయావా వెనక్కుపోయిన, ముందుకు పోయినా, పక్కకు చూసినా నిబంధనలు అంటూ ఎన్నో అడ్డంకులు సృష్టించినప్పుడు మీకు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం అని అన్నారు. అదే విధంగా చంద్రబాబు నాయుడును అక్రమంగా నంద్యాలలో అరెస్టు చేసి రాజమండ్రి తీసుకెళ్లినప్పుడు చంద్రబాబును పరామర్శించేందుకు పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి విజయవాడకు వస్తుండగా నువ్వు ఆ సమయంలో విమానాలు లేకపోతే రోడ్డు మార్గాన వస్తుంటే నువ్వు అడ్డుకోవడం ప్రజాస్వామ్యమా అని అన్నారు.నువ్వు చేస్తే న్యాయం వేరే వాళ్ళు చేస్తే అన్యాయమా అని సూటిగా ప్రశ్నించారు. నువ్వు రైతులను పరామర్శించడానికి వెళ్లిన సమయంలో మీ కారు కింద పడి మృతి చెందితే కనీసం మీవారి కుటుంబ సభ్యులను పరామర్శించావా, అదేనా నీకు తెలిసిన ప్రేమ అనురాగాలు, నీకు ప్రేమ అనురాగాలు ఎక్కడివి సొంత తల్లి మీద కేసులు పెట్టి పక్కకు నెట్టేసి ఇప్పుడు ఆమెను ఒంటరిదాని చేసావు అలాగే నువ్వు కష్టకాలంలో ఉంటే నీ పార్టీని నడిపించి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సొంత చెల్లెలు పైన కేసులు పెట్టించి నీ సోషల్ మీడియా ద్వారా మీ తండ్రికి తల్లికి మీ చెల్లి పుట్టలేదు అన్నట్టు చెప్పించడం నీ నైజం అని అదేవిధంగా మీ సొంత బాబాయి కూతురు నీ చెల్లెలు అయిన సునీత రెడ్డి చేస్తున్న పోరాటాలను తప్పు పట్టడం నీకు నైతిక విలువలు ఉన్నట్టా అని ప్రశ్నించారు. కనీసం సొంత కుటుంబ సభ్యులనే సరిగా చూసుకోలేని నువ్వు రైతులను రాష్ట్ర ప్రజలను ఏ విధంగా చూసుకుంటావో ప్రజలకు అర్థం అయింది అన్నారు.కూటమి ప్రభుత్వం మీ పార్టీ ఏ కార్యక్రమాలు చేస్తున్న నీ లాగా అడ్డుకోలేదు అన్నారు. ఇప్పటికైనా ముందు నువ్వు చేసే పనులు చూసుకుని, ఇతర వారిని తప్పులు పట్టాలని అలా కాకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడితే సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసురా రెడ్డి,రైతు విభాగం నాయకులు రమణా రెడ్డి,తెలుగు యువత నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన స్థలాన్ని గుర్తించండి



**దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలో స్మశానానికి సరైన స్థలం లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని స్మశాణ స్థలం హద్దులను గుర్తించాలని మండల తహసీల్దార్ సంజీవరెడ్డికి మంగళవారం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో గ్రామంలో స్మశానికి గాను గతంలో 26సెంట్లు స్థలం ఉండేదని జాతీయ రహదారి నిర్మాణ సమయంలో 19సెంట్లు రహదారికి వెళ్లిపోగా అప్పట్లో ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం రాలేదన్నారు. కేవలం అక్కడ 7సెంట్లు మాత్రమే ఉందని దాని పక్కనే మరొక 10సెంట్లు కూడ స్మశానానికి ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. అయితే వాటికి హద్దులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇటీవల శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ మండలంలోని స్మశానాల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు కేటాయిస్తున్నారని వాటి కొరకు ప్రయత్నం చేస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. అందువల్ల గ్రామంలోని స్మశాన స్థలానికి హద్దులు చూపించాలని తహసీల్దార్‌ను కోరారు. ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు, సర్వేయర్ కలిసి హద్దులు నిర్మిస్తామని పేర్కొన్నారు.

## పంచాయతీ రాజ్ పనులను పరిశీలించిన ఈఈ

**దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలో పంచాయతీ రాజ్ తరపున జరుగుతున్న పనులను పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని గొల్లపల్లె, గుడిపాడు రోడ్డును 2విడతలుగా 55 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టారు. ఇటీవల ఆ రోడ్డును వివిధ చోట్ల నీరు వెళ్లేందుకు గాను కల్వర్టు పనులను చేస్తున్నారు. ఆ పనులను ఈఈ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఎన్నో ఏళ్లగా ఈ రెండు గ్రామాల మధ్య పరిష్కారం కాని రోడ్డు సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో నిధులు కేటాయించారని పనులు నాణ్యతతో చేయాలని తెలిపారు. ఆయన వెంట ఏఈ సుబ్రమణ్యం, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి కళాశాల విద్యార్థుల విజయకేతనం

**రాయచోటి జూన్ 24 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం. హరిణి 98 తో మొదటి ర్యాంకు, వై కార్తీక్ మరియు పి.సన 96 తో రెండో ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎన్. ఇరగమ్మ 95 తో మొదటి ర్యాంకు, ప్రవీణ్ కుమార్ 91.3 తో రెండవ ర్యాంకు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి. సుమంత్ నాయక్ 83.7 తో మొదటి ర్యాంకు, జి, వేణు వర్ధన్ 81.6 తో రెండవ ర్యాంకు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి. యశోద 84.5 తో మొదటి ర్యాంకు, బి వెంకట శివమ్మ 77 తో రెండవ ర్యాంకు సాధించినట్లు తెలియజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాపరావు వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## సెమిష్టర్ ఫలితాలలో గౌతమి విద్యార్థినిల ప్రభంజనం

**ప్రొద్దుటూరు జూన్ 24 ప్రభాతవా ర్త**



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థినులు ఎస్బి టెట్ విజయవాడ వారు విడుదల చేసిన డిప్లమ రెండవ సంవత్సరం నాల్గన ఫెమిస్టర్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభను కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు తెలిపారు. ఈ ఫలితాల్లో కళాశాలలోని రెండవ సంవతరం ఇసిఈ విభాగానికి చెందిన వి పూజ 99.7 , టి మోనిక 97.5 మరియు వి పుష్పలత 96.7 సాధించారన్నారు. అదేవిధంగా సిఎంఇ విభాగానికి చెందిన డి హర్షిత 97.89 , వి షరోనిక 97.56 , వి శ్రావణి 97.33 , అలాగే ఇఇఈ విభాగానికి చెందిన ఎం దివ్యనయన 87.2 , బి నవ్య శ్రీ 78.5 , మరియు కె నవ్య శ్రీ 76.2 సాధించారన్నారు. ఈ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, కళాశాల డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కోడైరెక్టర్ శైలూష, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ, వివిధ విభాగ అధిపతులు కోటేశ్వర రావు, యాకూబ్ అలీ, మహమ్మద్ జాబీర్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**మైదుకూరు, జూన్ 24, ప్రభాతవార్త:**
వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని లింగాల దిన్నె మరియు గడ్డమాయ పల్లె పంచాయతీ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి కృష్ణమూర్తి, వ్యవసాయ సహాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి,సి. రామకృష్ణ ,ఉద్యాన అధికారి,యం.బాలకృష్ణ ,కెవికె వనిపెంట అధిపతి, యస్.ఫిరోజ్ హుస్సేన్ కె వి కే సైంటిస్ట్, యస్ . శిద్దారెడ్డి ఎం ఐ ఏ ఓ,హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో పి.కృష్ణమూర్తి ఏ డి ఏ, మాట్లాడుతూ వరిలో విత్తనాల ఎంపిక,నారు మడి యాజమాన్యం,వరి నాట్లు, కాలిబాటల ప్రాముఖ్యత గురించి, వరిలో వేసే వివిధ రకాల ఎరువులు గురించి, వివిధ రకాల తెగుళ్ల మరియు పురుగు మందుల గురించి సవివరంగా రైతులకు తెలియజేయడం జరిగినది.మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్, రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు అని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50 సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఆర్ ఎస్ కె లో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవాల గురించి వివరించారు అలాగే 80 సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది.బాలకృష్ణ మాట్లాడుతూ పసుపులో రకాల ఎంపిక, విత్తన శుద్ధి, ఎత్తు మడుల పద్ధతిలో పసుపు సాగు చేయాలని సూచించారు. ఎరువుల మరియు తెగులు మరియు పురుగుల యాజమాన్యం గురించి పూర్తిగా వివరించడం జరిగినది.కెవికె సైంటిస్ట్ ఫిరోజ్ అరటిపంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగినది. ఉద్యాన అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యాన శాఖలో ఉండే రాయితీ వివరాలు, ఉద్యాన పంటలు అయినటువంటి టమోటా, ఉల్లి, చేపట్టవలసిన యాజమాన్య ప్రజల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**రాజుపాళెం, జూన్ 24, ప్రభాత వార్త:**
మండల పరిధిలోని గాదెగుడూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రమాద వశాత్తు కరెంట్ షాక్ తో ముల్లా ఖాజా మొహిద్దిన్(45) అనే వ్యక్తి మృతి చెందగా, మరోకరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన విషయమై ఎస్ఐ వెంకటరమణ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలలోకి వెళితే నంద్యాల జిల్లా చాగలమర్రికి గ్రామానికి చెందిన బేల్దారి ఖాజా మొహిద్దిన్ గాదెగుడూరు గ్రామంలోని మధుసూధన్ నాయుడు ఇంటి నిర్మాణ పనులు మొదటి అంతస్థులో చేస్తుండగా ప్రక్కనే ఉన్న కరెంట్ తీగలు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో బేల్దారి అక్కడికక్కడే మృతి చెందగా ఇంటి యజమానికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన పీలేరు ఎమ్మెల్యే



**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన వేడుకలో పీలేరు ఎమ్మెల్యే నల్లా రి కిషోర్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సోమవారం అమరావతిలలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పీలేరు నియోజకవర్గ ప్రజల మద్దతుతో 2024లో విజయం సాధించిన తర్వాత కూడా అదే ఉత్సాహం సేవా తపనతో తాము కొనసాగుతున్నామన్న ప్రజల అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రధానంగా అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, సమస్యల పరిష్కారం, చిత్తశుద్ధితో చేసిన పని తనకు ప్రజల మద్దతు పెంచిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, అక్కడి సమస్యలూ తెలుసుకుంటూ గ్రామాల్ని అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు రూపొందించి, వాటిని పరిష్కరించడానికి ఏడాది కాలంలో ప్రజల అభిప్రాయం, ప్రాతినిధ్యం, అభివృద్ధి, పారదర్శకతతో ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పని చేశామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరింత దృఢంగా ప్రజల కోసం, ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని ఆయన లోకేష్ కు తెలియజేశారు.

## అర్హులందరికీ అన్నదాత సుఖీభవ లబ్ధి.



**చిట్వేలి, జూన్ 24, ప్రభాతవార్త:**
అన్నదాత సుఖీభవ పథకాన్ని అర్హత గల రైతులందరికీ లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి.సుధాకర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నేతివారిపల్లి, పెద్దూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అరటి, బొప్పాయి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని అర్హత గల రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని లబ్ధి చేకూరుస్తామన్నారు. జాబితాలో పేర్లు లేకపోతే గ్రీవెన్స్ ఆప్షన్ యిచ్చిన తర్వాత వారి వివరాలు పంపి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వాడాలని, పైపాటుగా వాడరాదని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి అనుగుణంగా ఎరువులు వాడాలని, సూక్ష్మ పోషకాలు, అంతర పంటల సాగు వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది వెంకటాద్రి, కళ్యాణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన నాగారపమ్మ తల్లి జాతర

**సుండుపల్లె, జూన్ 24,ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగ పల్లె గ్రామంలో వెలసిన నాగారపమ్మ తల్లి మూడవ వారం జాతరను అన్నమయ్య జిల్లా డీజే ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసుకుని, రాత్రి సమయంలో చాందిని బండ్లు ఏర్పాటు చేసి జబర్దస్త్ టీం వారిచే ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించి అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాన్ని జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, సాంస్కృతిక కార్యక్రమాలను చూసి తిలకించారు. రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ , సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తిరుణాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యార్థం ప్రతిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం చాందిని బండ్లను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపించి, అమ్మవారికి బోనాలు సమర్పించి డీజే మరియు చాందిని బండ్ల యజమానులు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాన్ని జరిపారు.

## సిఎంఎలో ఆల్ ఇండియా కోటాలో 44 ర్యాంకు



**లక్కిరెడ్డిపల్లి; జూన్ 24, ప్రభాత వార్త**
మండలంలోని అనంతపురం పంచాయతీలోని గుడ్లవారిపల్లెకు చెందిన గూడె వెంకటరమణ సిఎంఎలో ఆల్ ఇండియా కోటాలో 44 ర్యాంకు సాధించారు మంగళవారం ఢిల్లీలో గోల్డ్ మెడలు అందుకున్నారు నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకటరమణ ఐదో తరగతి గుడ్లవారిపల్లి ఏపీ మోడల్ స్కూల్ 10 వరకు చదివి ఇంటర్లో గుంటూరు మాస్టర్ మైండ్ కళాశాలలో చదివి మంచి ర్యాంకు సాధించేందుకు తల్లిదండ్రులు సహదేవ రెడ్డమ్మ ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం



**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:**
మండలం జాండ్ల కస్బా మూరేవాండ్లపల్లిలోని దారి సమస్యకు పీలేరు తహశీల్దార్ శివకుమార్ శాశ్వత పరిష్కారం చూపారు. ఇదే గ్రామానికి చెందిన ఒక విశ్రాంత అధ్యాపకుడికి తండా కు చెందిన పార్వతమ్మ రెడ్డప్ప ల మధ్య కొన్ని ఏళ్లుగా దారి సమస్య వివాదం కొనసాగుతుంది. ఇదే సమస్యపై పార్వతమ్మ ,రెడ్డప్ప లు పలుమార్లు జిల్లా కలెక్టర్ ను సంప్రదించి అర్జీలు పెట్టుకున్నారు. కలెక్టర్ ఆదేశాలతో కదిలిన పీలేరు రెవెన్యూ యంత్రాంగం మంగళవారం గ్రామానికి చేరుకున్నారు తహశీల్దార్ ఇరు వర్గాలను పిలిపించి దారి సమస్యకు రాజీమార్గంలో పరిష్కారం చూపారు. దీంతో దీర్ఘకాలికంగా నెలకొన్న దారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. బాధితులు పార్వతమ్మ రెడ్డప్పలు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, పీలేరు తహశీల్దార్ శివకుమార్, వీఆర్వో హేమంత్ నాయక్ గ్రామ సర్వే మహేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ నాగేంద్ర అనిల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**పీలేరు నుంచి ట్రిపుల్ ఐటీకి**

## 10 అంది విద్యార్థులు ఎంపిక

**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త :**
పీలేరు మండలం నుంచి ట్రిపుల్ ఐటీకి పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి మంగళవారం మీడియాకు తెలిపారు. మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పీలేరు పట్టణంలోని కోటపల్లి బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఒకరు, కోటపల్లి బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఒకరు, మహాత్మ జ్యోతిరావు పూలే బా ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు, మండలంలోని జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు వంతున మొత్తం మండలం నుంచి పదిమంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. వీరిలో జంగంపల్లి పాఠశాల విద్యార్థినులు కె. పూజ, ఎం. మమత ఇడుపులపాయి, ఎస్. రేవతి ఒంగోలు ట్రిపుల్ ఐటీకి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. భానుశేఖర్ రెడ్డి ..నూజివీడుకు, అలాగే ఇడుపులపాయికి కోటపల్లి బాయ్స్ పాఠశాల విద్యార్థి డి. ప్రశాంత్ నాయక్, కోటపల్లి బాలికల పాఠశాల విద్యార్థిని బి. అమృత, సి. గాయత్రి, నూజివీడుకు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినిలు జి. అక్షయ, ఈ. షాలిని, ఒంగోలుకు జి. హేమశ్రీ ఎంపికయ్యారన్నారు.

## పొలం పిలుస్తుంది



**కాసినయన, జూన్ 24, ప్రభాతవార్త:**
కొండ్రాజూపల్లె గ్రామ రైతుభరోసా గ్రామ పరిధిలో వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్తంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఉద్యానధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, నూనెలపై దిగుమతి భారంను తగ్గయికొనుటకు దేశీయంగా నూనె పంటల సాగును, ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఉద్యానశాఖ వారు పామ్ ఆయిల్ పంట సాగు చేపట్టుటకి ఈ సంవత్సరం కాశీనాయన, బ మట్టం మండలాలకి అదనంగా పోరుమామిళ్ల, సిద్దవటం, దువ్వూరు మండలాలని అదనంగా కేటాయించడం జరిగినది అని తెలిపారు. ఈ పథకం లో బాగంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకి హెక్టార్ వక్కంటికి మొక్కలకి ఉచితంగా దాదాపు రూ.29 వేలు విలువ కలిగిన మొక్కలని రైతులకి అందించబడునని తెలిపారు .అలాగే పంటసాగుకి నాలుగు సంవత్సరాలలో రూ.21 వేలు రాయితీ రూపంలో అందిస్తారని తెలిపారు. పంట తొలి దశలో స్వల్ప కాళిక కూరగాయ, పప్పుదాన్య పంటలని అంతర పంటలుగా సాగు చేసుకుంటే అంతర పంటల సాగుకి సంవత్సరానికి 5250 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలలో మరో 21 వేల రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ రూపంలో అందిస్తుందని తెలిపారు. అదనంగా పంట పొలం కి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకంలో బాగంగా 90 నుండి 70 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందిస్తుందని, పొలంలో నీటి వనరుల నిర్వహణ కోసం ఫారం పాండ్స్ నిర్మాణం చేపడితే మరో 75 వేల రూపాయల రాయితీ కూడా వుంటుందని తెలిపారు. ఇక పండిన పంటను ప్రభుత్వం తో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీ నే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట నాటిన 4వ సంవత్సరం నుండి కోతకి వచ్చి దాదాపు 30 సంవత్సరంల వరకు పంట వుంటుందని తెలిపారు. ఇంకా పూర్తి వివరాల కొరకు, దరకాస్తూ చేసుకొనుటకి రైతులు మీ సమీప రైతు సేవ కేంద్ర సహకులని గాని, ఉద్యనదికారినిగాని లేదా కంపెనీ ప్రతినిధులని గాని సంప్రదించి తెలుకోవచ్చునాని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయధికారి చంద్ర మెహన్, పోరుమామిళ్ల వ్యవసాయ సహాయ సంచాలకూలు మురళీధర్ రెడ్డి, తినివీ రవీందర్, మహేష్, రైతు సేవ కేంద్ర సహాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జాతీయ కార్యదర్శి మధు మేఘనాథ్**



జాతీయ కార్యదర్శిని సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :**
క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని క్రీడా జాతీయ సహాయ కార్యదర్శి మధుమేఘనాథ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రెడ్డీస్‌కాలనీలోని ఎస్వి స్పోర్ట్స్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా భారతి ముఖ్య ఉద్దేశం ఆటలు ఆడాలి, ఆనందంగా ఉండాలి, ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా క్రీడా కమిటీలు ఏర్పాటు చేయాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలిపారు. అసోసియేషన్‌లతో మమేకమై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా భారతి రాష్ట్ర కార్యదర్శి ధనంజయరెడ్డి, సహాయ కార్యదర్శి సురేంద్ర, జిల్లా క్రీడా భారతి అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్, సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్, విష్ణుచైతన్య, జిల్లా పుట్‌బాల్ అసోసియేషన్‌కార్యదర్శి మురళీధర్, మహేంద్ర, పిఈటి రాజు, బాలాజి, చలపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## స్వామి వారికి ప్రత్యేక పూజలు దీపారాధన

**రామసముద్రం జూన్ 24 ప్రభాతవార్త**



మండలం లోని అనప్పల్లె కొత్తూరు గ్రామంలో వెలిసిన అతి పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు దీపారాధన వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ చెన్న కేశవ స్వామి ఆలయం లో స్వామి వారికి పలు రకాల పుష్పా లతో అలంకరణ చేసి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించారు. మేళ తాలాలతో ఆలయ అర్చకులు దీపారాధన చేశారు. దీపారాధన తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.